జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం 22 నవంబర్ 2026 పేజీలు:10



ఘనంగా ప్రారంభమైన ఇందిరమ్మ బీమా పథకం

- ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రారంభించిన ఎంపీడీఓ,తహశీల్దార్, గ్రామ సర్పంచ్

చిన్నంబావి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెలగొండ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్య క్రమాన్ని శనివారం గ్రామ సర్పంచ్ శరత్ రెడ్డి, ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు.

మిగతా 2 లో



మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

- ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

మల్దకల్ నవంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి గ్రామంలో మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మత్స్యకారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మత్స్యకారుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మిగతా 2 లో

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- అచ్చంపేటలో సభా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్



నాగర్ కర్నూల్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి బ్యూరో)

ఈ నెల 26న అచ్చంపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జనాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ఈ నెల 26వ తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం అచ్చంపేట పట్టణంలోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేయనున్న బహిరంగ సభా ప్రాంగణాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు.

మిగతా 2 లో

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్



నాగర్ కర్నూల్ :: 21 నవంబర్ (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో సురక్షిత్ బచ్పన్ అభియాన్ -ఏ-పాన్ ఇండియా స్కూల్ అవేర్నెస్ క్యాంపెయిన్ గురించి నాగర్కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపా ధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్ హాజరయ్యారు.

మిగతా 2 లో

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా సభా వేదిక ఏర్పాటు, సభా ప్రాంగణం విస్తీర్ణం, ప్రజలు కూర్చునేందుకు అవసరమైన సదుపాయాలు, వాహనాల పార్కింగ్, వీఐపీల ప్రత్యేక పార్కింగ్, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.సభా ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, బారికేడ్లు, అత్యవసర వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి అవసరమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేలా అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గానికి విచ్చేసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలకు వేదిక కానుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నేపథ్యంలో సభకు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.సభా ప్రాంగణంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, వైద్య సేవలు, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం, అచ్చంపేట డిఎస్పీ పి శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి



మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని,వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ముఖ్యంగా మత్స్యకారుల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని కోరుకున్నారు.మత్స్యకారుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతారామిరెడ్డి,జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు డీటీడీసీ నరసింహ, తాలూకా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు టీఎన్ఆర్ జగదీశ్,పావనంపల్లి సర్పంచ్ రాజేశ్వరి రామాంజనేయులు, కౌన్సిలర్ నర్సింహులు పాల్గొన్నారు.అలాగే మత్స్యకారుల సంఘం నాయకులు దడవాయి నర్సింహ,చాపల చిన్న, ఉప సర్పంచ్ లక్ష్మి నరసింహ,వార్డు సభ్యులు పావని వెంకటేష్,అంజనమ్మ సవారి,గుడిసె కిష్టన్న,గ్రామస్తులు రామాంజి, ఈశ్వరన్న, అంజి, లక్ష్మన్న,ఉల్వ నర్సింహ,ప్రభాకర్,కార్యకర్తలు,మత్స్యకారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఇందిరమ్మ బీమా పథకం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిర మ్మ కుటుంబ జీవిత బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉండి కుటుంబంలో సంపాదించే వ్యక్తి పేరిట బీమా చేయడం జరుగుతుందన్నారు భీమా పొందిన వ్యక్తి మరణిస్తే నామినీ లేదా కుటుంబానికి 5 లక్షల పరిహారం అందించడం జరుగుతుందని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాను చిన్నంబావి మండలంలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈకార్య క్రమంలో గ్రామ సర్పంచ్ శరత్ రెడ్డి, ఎంపీడీవో చూర్ణ ఆదర్శ్ గౌడ్, తాసిల్దార్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్ వివిధ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ అనేది భారత దేశంలో పిల్లల రక్షణ,హక్కులు మరియు వారి భద్రతను పెంపొందించడం కోసం ఉద్దేశించిన ఒక ముఖ్యమైన కార్యక్రమని,ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యాలు దేశవ్యాప్తంగా పిల్లల అక్రమ రవాణా మరియు బలవంతపు బాలకార్మిక వ్యవస్థను అరికట్టడం.చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను,వేధింపులను అడ్డుకోవడం,పొక్సో చట్టం పై పాఠశాలల్లో విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం,ప్రతి బిడ్డకు స్వేచ్ఛగా చదువుకునే,ఆడుకునే సురక్షితమైన వాతావరణాన్ని అందించడం,పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్-బ్యాడ్‌టచ్ గురించి అవగాహన కల్పించడమని,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ను పిల్లల అత్యవసర రక్షణ కోసం ఉపయోగించుకోవాలని అన్నారు.అనంతరం స్పెషల్ సెషన్స్ జడ్జి నసీమ్ సుల్తాన పోక్సో చట్టంగురించి వివరిస్తూ 18 సంవత్సరాలలోపు బాల బాలికలపైన లైంగిక వేధింపులు చేస్తే వారిపై పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి,జైలు శిక్ష విధించడం జరుగుతుందని,కాబట్టి ప్రతి ఒక్కరు చట్టాల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలి ఈ విధంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడంవల్ల సమాజంలో నేరాలు జరగకుండా అరికట్టవచ్చని అన్నారు.అనంతరం "సురక్షిత్ బచ్పన్ అభియాన్" గోడ పత్రికను ప్రధాన న్యాయమూర్తి చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎం.రాజు ఇంచార్జి సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,శృతి దూత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్,ఎన్. శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్,బార్ అసోసియేషన్ సెక్రెటరీ పర్వత్ రెడ్డి,సైబర్ క్రైమ్ ఎస్.ఐ గిరి మనోహర్ రెడ్డి,శ్రీశైలం గౌడ్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్,షీ-టీం ఏ.ఎస్.ఐ విజయ లక్ష్మీ,బరోసా సెంటర్ న్యాయవాది,ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

నర్వ మండల కేంద్రంలో సీఎంఆర్ చెక్కులు అందచేత

నర్వ నవంబర్ 21 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి గారి ఆదేశానుసారశీ నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ గారి సహకారంతో..మక్తల్ నియోజకవర్గం: నర్వ ఉమ్మడి మండలంలోని జిన్నారం గ్రామ నివాసులకు సీఎం సహాయ నిధి చెక్కులను శనివారం నర్వ మండల కేంద్రంలో అందజేశారు , నరసింహ చారి కమ్మరి 25,000/- 2.కథల్ అహ్మద్ 60,000/- మొత్తం రూపాయలు 95,000/- (తొంబై ఐదు వేల రూపాయలు)విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమశీలోకాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ , నర్వ మండల ఉపధ్యక్షులు శరణప్ప ,జిన్నారం కాంగ్రెస్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురువ వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు పీ చంద్ర శేఖర్, పసుల రాజు, జి హనుమంత్, కురుమూర్తి తదితరులు పాల్గోనాడశీ జరిగింది.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభించిన సర్పంచ్ దొడ్ల కవిత

- కుటుంబంలో ఒక్కరే అనే కాకుండా అందరికీ వర్తించే విధంగా చేయాలని మనవి.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.

మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో సర్పంచ్ దొడ్ల కవిత గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత, ఉప సర్పంచ్ వెంకటయ్య, గ్రామ కార్యదర్శి కర్ణాకర్ గ్రామపంచాయతీ సభ్యుల ఆధ్వర్యంలో బీమా పథకాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత మాట్లాడుతూ రేషన్ కార్డు ఆధారంగా భీమ ఇవ్వడం మంచిదని, కానీ కుటుంబంలో ఒకరికే కాకుండా అందరికీ వర్తించే విధంగా చేయాలని, కొంతమందికి రేషన్ కార్డులు లేని వారు ఉన్నారు వారికి కూడా భీమ వర్తింప చేయాలని వారన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులందరూ గ్రామపంచాయతీలో నమోదు చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత, ఉప సర్పంచ్ వెంకటయ్య, కార్యదర్శి కర్ణాకర్, వార్డు మెంబర్స్ కురుమయ్య, చంద్రయ్య, బక్కన్న, లలితమ్మ,పద్మ, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



వాహనదారులకు రైతులు ఇబ్బందులు కలిగించకండి

- ఎస్సై నరేష్ కుమార్

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.



మీ భద్రత మా బాధ్యత రోడ్డు భద్రత మనందరిదీ బాధ్యత అని స్థానిక ఎస్సై నరేష్ కుమార్ అన్నారు.ప్రస్తుతం వరి ధాన్యం కోతల సీజన్‌లో రైతులు రహదారులపై వరి ధాన్యాన్ని ఆరబెడుతున్నారు.ఈ విధంగా రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది ముఖ్యంగా రాత్రి సమయాల్లో రోడ్లపై ధాన్యం కుప్పలు,రాళ్లు, కట్టెలు, సరైన హెచ్చరికలు లేని ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని ఆయన అన్నారు. రైతులు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు రహదారులపై వరి ధాన్యాన్ని ఆరబెట్టడం పూర్తిగా నివారించండి. ప్రత్యామ్నాయంగా కల్లాలు, ఖాళీ స్థలాలను వినియోగించండి.రోడ్లపై రాళ్లు, కట్టెలు, ఇతర వస్తువులను అడ్డుగా పెట్టవద్దు.రాత్రి సమయంలో రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టడం లేదా నిల్వ ఉంచడం చేయవద్దు.తప్పనిసరి పరిస్థితుల్లో రహదారి పక్కన పనులు చేపడితే వాహనదారులకు స్పష్టంగా కనిపించే రిఫ్లెక్టివ్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు వారు వివరించారు.రహదారిపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దు.ధాన్యం ఆరబెట్టిన వెంటనే రహదారిని పూర్తిగా శుభ్రం చేసి వాహనాల రాకపోకలకు అందుబాటులో ఉంచండి.ఒక్క నిమిషం నిర్లక్ష్యం -- ఒక నిండు ప్రాణానికి ప్రమాదం!మీ ధాన్యం మీకు ముఖ్యం... కానీ ప్రతి మనిషి ప్రాణం అంతకంటే ముఖ్యం.రైతు సోదరులు పోలీస్ శాఖ సూచనలను పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించగలరని ఆయన కోరారు.

పుల్గర్‌చర్ల గ్రామంలో లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సిద్దిపేట బహిరంగ సభ వేదికగా ప్రకటించిన ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శనివారం మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో దరఖాస్తుల నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయితీ సెక్రటరీ జి.రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తులను ఉచితంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి జిరాక్స్ ప్రతులు, ఇతర ధ్రువపత్రాలు అవసరం లేదని, కేవలం రేషన్ కార్డు నంబరు, సెల్‌ఫోన్ నంబరు, ఇంటి నంబరు ఉంటే సరిపోతుందని వివరించారు. ఎలాంటి కాగితపు పనులు లేకుండా పూర్తిగా అంతర్జాలం ద్వారా దరఖాస్తు నమోదు చేస్తారని పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం కుటుంబ బీమా గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవడంతో పాటు, దరఖాస్తుదారుడి సెల్‌ఫోన్‌కు సంక్షిప్త సందేశం రూపంలో బీమా గుర్తింపు సంఖ్య అందుతుందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల అర్హులకు ఈ పథకం వర్తిస్తుందని, ప్రతి కుటుంబం నుంచి ఒకరికి జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన 20 రోజుల గడువులోగా అర్హులైన వారు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ పథకంపై కొందరు వ్యాప్తి చేస్తున్న అపోహలు, వదంతులను ప్రజలు నమ్మవద్దని, దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఉచితమని స్పష్టం చేశారు. ఈ పథకం కోసం ఎవరికీ ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, బయట వ్యక్తులకు డబ్బులు ఇవ్వకుండా నేరుగా గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులో ఒంటరి వ్యక్తులుగా నమోదైన వారికి సంబంధించిన మార్గదర్శకాలు ఇంకా అందలేదని, మరో రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం నుంచి స్పష్టమైన సూచనలు వచ్చిన అనంతరం వారికి కూడా దరఖాస్తు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురక మద్దిలేటి, మాజీ ఉపసర్పంచ్ బిజ్జ నరేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు పింజారి సుభాన్, అలకుంట చిన్న పద్మమ్మ, బిజ్జ కళావతమ్మ, పార్టీ కార్యకర్తలు నరేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల స్వేరోస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాని విజయవంతం చేద్దాం

- సర్పంచ్ మీసాల పార్వతమ్మ- ఉప సర్పంచ్ మధుగని బాలపీర్

- ఆధ్వర్యంలో కరపత్రం విడుదల.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.

మండల కేంద్రంలో స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాజీ ఐపీఎస్, అడిషనల్ డీజీపీ వి ఆర్ ఎస్ (రిటైర్డ్) గారి 59వ జన్మదినం సందర్భంగా ప్రతిజ్ఞ దివాస్ (నవంబర్ 23) నాడు వీపనగండ్ల మండల స్వేరోస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ఈ వైద్య శిబిరం వీపనగండ్ల గ్రామంలోని బస్టాండ్ సమీపంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులుస్వేరో జిల్లా ప్రధాన కార్యదర్శి తోలు రామక్రిష్ణ, దయ్యపు కురుమయ్య, దయ్యపు రాము తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యకులు కావలి మహేష్,సర్పంచ్ మీసాల పార్వతమ్మ, ఉపసర్పంచ్ మధుగని బాలపీరు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జల్లు నారాయణ, మంగదొడ్డి శేఖర్, పామ్ నాగులు, సూర్య నారాయణ, మిద్దె శ్రీను, జానకి రాముడు, నరేష్, హరీష్, రామక్రిష్ణ, సాయి, విలేకర్ రాముడు,రవి, ఎల్లయ్య, తదితరులు ప్రచార పాంప్లెట్లను విడుదల చేసి మండల ప్రజలకు వైద్య శిబిరంపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రజలకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు అందుబాటులో ఉండనున్నాయి.వైద్య శిబిరంలో నిర్వహించే పరీక్షలు:

1. 2 డీ ఈకో
2. ఈసీజీ
3. బాడీ మాస్ ఇండెక్స్ బి.ఎం.ఐ పరీక్ష
4. ఎత్తు మరియు బరువు కొలతలు
4. ఆక్సిజన్ శాతం పరీక్ష
5. రక్తపోటు బి పి పరీక్ష
6. రక్తంలో చక్కెర స్థాయి (షుగర్) పరీక్ష



ఈ శిబిరం ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని ప్రాథమికంగా తెలుసుకొని, అవసరమైన వైద్య సలహాలు పొందే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.
కావున వీపనగండ్ల మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, మహిళలు, యువత, వృద్ధులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మనవి.

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహణ

– మత్స్యకార కుటుంబాలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలి

– గోనెల శ్రీనివాసులు



మహబూబ్ నగర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి బ్యూరో):

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మత్స్యశాఖ అధికారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్స్యకార సంఘం అధ్యక్షుడు, పర్సన్ ఇన్‌చార్జి గోనెల శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంక్షేమం, వారి జీవనోపాధి అభివృద్ధి, చేపల పెంపక రంగానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో అందించాలని, చెరువులు, కుంటలను అభివృద్ధి చేసి చేపల పెంపకానికి అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు. చేపల ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. మత్స్యకారుల హక్కులు, సమస్యలు, సంక్షేమం, అభివృద్ధి కోసం మత్స్యకార సంఘం నిరంతరం కృషి చేస్తుందని గోనెల శ్రీనివాసులు పేర్కొన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారుల ఐక్యత, వారి హక్కుల పరిరక్షణ, వృత్తి అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

కుటుంబాలకు ఆర్థిక భరోసా.. ఇందిరమ్మ బీమా

- జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- అర్హులైన వారంతా పేర్లు నమోదు చేసుకోవాలి: సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్

రేవల్లి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను రేవల్లి గ్రామంలో శనివారం ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్ అధికారులతో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబ పెద్ద అకాల మరణంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి రాకుండా ప్రభుత్వం రూ.5 లక్షల ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పిస్తోందని తెలిపారు. బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు. 18 నుంచి 59 ఏళ్లలోపు అర్హులైన వారు ఆధార్, రేషన్ కార్డు ప్రతులు, మొబైల్ నంబర్, నామినీ వివరాలతో గ్రామపంచాయతీ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, గ్రామస్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రజాస్వామ్య పాఠాలు..

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

- ఓటరు చైతన్య కార్యక్రమంలో వ్యాసరచన, ప్రశ్నోత్తర పోటీలు..

విజేతలకు బహుమతులు

మహబూబ్‌నగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి బ్యూరో):

ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రక్రియపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటరు విద్య, అవగాహన, ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా జిల్లా స్థాయి ఎన్నికల అక్షరాస్యత సంఘం కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ప్రశ్నోత్తర పోటీలు నిర్వహించి ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ బాధ్యతలు, ఓటు హక్కు వినియోగం, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు కలెక్టర్ హరిప్రియ, జిల్లా విద్యాశాఖాధికారి ఐ. విజయకుమారి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉందని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. భవిష్యత్తులో ఓటర్లుగా మారనున్న విద్యార్థులు ఇప్పటి నుంచే ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాధాన్యత, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, సమాజంలోని ఇతరులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ చైతన్య వారధులుగా నిలవాలని పిలుపునిచ్చారు.





పోటీల్లో విజేతలు:

ప్రశ్నోత్తర పోటీల్లో నసురుల్లాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రిషిత మొదటి బహుమతి సాధించగా, భూత్పూర్ కస్తూర్బా పాఠశాలకు చెందిన నికిత ద్వితీయ, దేవరకద్ర కస్తూర్బా పాఠశాలకు చెందిన హన్సిక తృతీయ బహుమతి పొందారు.వ్యాసరచన పోటీల్లో పెద్ద అదిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీతేజ్ ప్రథమ బహుమతి సాధించగా, మునిమోక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జ్యోతి ద్వితీయ, వేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అనూష తృతీయ బహుమతి సాధించారు. అలాగే మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వైద్యాధికారి సుధాకర్ రెడ్డి, సహాయ పర్యవేక్షణ అధికారి దుంకుడు శ్రీనివాస్, సామాజిక వేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రథంగ పాణి రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, బాలవర్ధన్ రెడ్డి, వెంకట్, జుర్రు నారాయణ, పాండురంగ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఎడ్మ సత్యం

- ఎడ్మ కృష్ణారెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా రూ.5 వేల ఆర్థిక సాయం

కల్వకుర్తి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):

కల్వకుర్తి: మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన ఓడల మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎడ్మ కృష్ణారెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, కష్టకాలంలో అండగా ఉంటానని భరోసా కల్పించారు.



ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, పుల్లారెడ్డి, మదన్ మోహన్ రావు, ఓర్స రంగయ్య, పురం రాంరెడ్డి, డొక్క లింగం, ఓర్స రాములు, భోజిరెడ్డి, నాగేష్ గౌడ్, అయ్యన్న, వార్డు సభ్యులు కిషోర్, బాలరాజు, మల్లేష్, తిరుపతయ్య, శ్రీకాంత్, కడల శివ, గొడుగు శివ తదితరులు పాల్గొన్నారు.

యూనిఫామ్స్ కొనుగోలుకు టెండర్ల ఆహ్వానం

- డి.ఈ.ఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ : 21 నవంబర్ (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లాలోని 20 ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలలలో పీఎంశ్రీ హబ్ అండ్ స్పోక్ మోడల్ కింద భారత్ స్కౌట్స్ & గైడ్స్ కార్యక్రమం అమలులో భాగంగా స్కౌట్స్,గైడ్స్ విద్యార్థులతో పాటు స్కౌట్ మాస్టర్లు,గైడ్ కెప్టెన్లకు అవసరమైన యూనిఫామ్స్ కొనుగోలు చేసేందుకు ఓపెన్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టెండర్ల ప్రక్రియలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన అర్హతగల సంస్థలు,ఫర్మ్‌లకు నవంబర్ 23 నుంచి నవంబర్ 27 వరకు టెండర్లు సమర్పించేందుకు అవకాశం కల్పించినట్లు డి.ఈ.ఓ పేర్కొన్నారు.ఆసక్తి గల సంస్థలు నిర్ణీత గడువులోగా తమ టెండర్లను సమర్పించాలన్నారు.పూర్తి వివరాలు,యూనిఫాం లకు సంబంధించిన స్పెసిఫికేషన్లు,సరఫరా నిబంధనలు మరియు ఇతర సమాచారాన్ని డి.ఈ.ఓ కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు. అర్హత కలిగిన సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,నిర్దేశించిన గడువులో టెండర్లను సమర్పించి కొనుగోలు ప్రక్రియలో పాల్గొనాలని డిఈఓ రమేష్ కుమార్ కోరారు.



వాటర్ ట్యాంక్ పై నుండి క్రింద పడి వ్యక్తి మృతి

మహమ్మాదాబాద్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

మండల పరిధి లోని బోరింగ్ తాండాశనివారం ఉదయం పది గంటల సమయం లో ఓ వ్యక్తి మిషన్ భగీరథ ట్యాంక్ పై నుండి పడి మృతి చెందాడు.నంచర్ల గ్రామానికి చెందిన మహమ్మద్ మసూద్ అలీ మిషన్భగీరథ లో లైన్ మెన్ గా పనిచేస్తున్నాడు ట్యాంక్ పైకి నీరు నింపడానికి వెళ్లిన మసూద్ ప్రమాదవాశాత్తు ట్యాంక్ పై నుండి కింద పడటం తో తల వెనుక భాగం లో తీవ్ర గాయమై అక్కడి కక్కడే చెందాడు.మృతుడి భార్య ఫరీదా బేగం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు మహమ్మదాబాద్ స్థానిక ఎస్ ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.





చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో కల్వరాల పాఠశాలకు ప్రథమ స్థానం

- విద్యార్థుల విజ్ఞాన ప్రతిభకు పరీక్ష..

ఎనిమిది పాఠశాలల విద్యార్థుల పోటీ

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పరిధిలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ విజ్ఞాన ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీల్లో జడ్పీహెచ్ఎస్ కల్వరాల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, జడ్పీహెచ్ఎస్ తూముకుంట పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం, కేజీబీవీ వీపనగండ్ల పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానాన్ని సాధించారు.అనంతరం విజేతలకు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. భానుప్రకాష్ బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని, విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సైన్స్ ఉపాధ్యాయులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





కోయిలకొండలో వైద్య శాఖ కొరడా!

- నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 8 ప్రథమ చికిత్స కేంద్రాలు,

ఆసుపత్రి, 4 డయాగ్నస్టిక్ సెంటర్ల మూసివేత





మహబూబ్ నగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి బ్యూరో):

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న అనధికార వైద్య కేంద్రాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. శనివారం కోయిలకొండ మండలంలోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న 8 ప్రథమ చికిత్స కేంద్రాలు, రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్న ఒక ఆసుపత్రి, నాలుగు డయాగ్నస్టిక్ కేంద్రాలను అధికారులు మూసివేశారు.అదే సమయంలో రిజిస్ట్రేషన్ కలిగిన రెండు ఆసుపత్రుల్లోనూ తనిఖీలు నిర్వహించి, వైద్య సేవల నిర్వహణ, ప్రభుత్వ నిబంధనల అమలును పరిశీలించారు. అర్హత కలిగిన వైద్యులు మాత్రమే క్లినిక్‌లు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలను నిర్వహించాలని, ప్రజలకు వైద్య సేవలు అందించే సంస్థలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హెచ్చరించారు. ఎవరూ తమ వైద్య అర్హతలకు మించి చికిత్సలు నిర్వహించరాదని సూచించారు. అవసరానికి మించి యాంటీబయాటిక్స్ వినియోగించడం వల్ల మందుల పట్ల బ్యాక్టీరియా నిరోధకత పెరిగి, భవిష్యత్తులో చికిత్సలు మరింత క్లిష్టంగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ప్రజలు అనర్హుల వద్ద వైద్య చికిత్సలు పొందకుండా, అర్హత కలిగిన వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా లెప్రసీ ప్రోగ్రామ్ అధికారి డా. రాజు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి జి. నరసింహారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ హనుమంతు, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి- సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):



అర్హులైన ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మార్చాల గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకొని జీవిత బీమా పొందాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నిజాముద్దీన్, పంచాయతీ కార్యదర్శి గణేష్, వార్డు సభ్యులు ఆదిరాల యాదయ్య, పలుస అనురాధ, జంగయ్య గౌడ్, డొక్కా రజిత మల్లేష్, బిజినేపల్లి స్వాతి, బాలరాజు, అలివేలు, జంగమయ్య, ఎండీ సికిందర్, పర్వత్ రెడ్డి, అక్షయ, విశ్వేశ్వర్, సుమంత్, రాజశేఖర్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

వారసత్వ సంపద పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

- గొల్లత్తగుడి జైన దేవాలయ సందర్శన..

పిల్లలమర్రి మ్యూజియంలో చిత్రలేఖన పోటీలు

మహబూబ్‌నగర్, నవంబర్ 21(ప్రజా జ్యోతి బ్యూరో):

మన ప్రాంత చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను భావితరాలకు పరిచయం చేయడంతో పాటు వాటి పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. నవంబర్ 19 నుంచి 25 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో భాగంగా జడ్చర్ల మండలం అల్వాన్‌పల్లి గ్రామంలోని వారసత్వ శాఖ రక్షిత కట్టడమైన గొల్లత్తగుడి జైన ఇటుక దేవాలయాన్ని విద్యార్థులు సందర్శించారు. గ్రామ సర్పంచ్ కె.ఎస్. దాస్ సహకారంతో అల్వాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ క్షేత్రస్థాయి సందర్శన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రాచీన జైన దేవాలయ చరిత్ర, ఇటుక నిర్మాణ శైలి, జైన మత వారసత్వ విశేషాలు, అక్కడి పురావస్తు అవశేషాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రత్యక్షంగా చారిత్రక కట్టడాన్ని సందర్శించడం ద్వారా విద్యార్థులు మన ప్రాంత ప్రాచీన వైభవాన్ని, నిర్మాణ కళా విశిష్టతను తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యాయులు, ఉపసర్పంచ్ రాఘవులు పాల్గొన్నారు.మరోవైపు పిల్లలమర్రి మ్యూజియంలో షాషాబ్ గుట్ట హైస్కూల్ విద్యార్థులకు ‘వారసత్వ కట్టడాలు -- మన చారిత్రక సంపద’ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మక చిత్రాల ద్వారా చారిత్రక కట్టడాల ప్రాముఖ్యతను, వారసత్వ సంపద పట్ల తమ అభిరుచిని చాటుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సహాయ సంచాలకులు వి. నాగలక్ష్మి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పూర్వీకులు అందించిన అపురూపమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వారసత్వ కట్టడాల చరిత్ర, నిర్మాణ విశిష్టతను తెలుసుకోవడంతో పాటు వాటి సంరక్షణ ఆవశ్యకతపై విద్యార్థులు చిన్ననాటి నుంచే అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చారిత్రక కట్టడాలను ప్రత్యక్షంగా సందర్శించడం, వాటి విశిష్టతను తెలుసుకోవడం, సృజనాత్మక పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో చరిత్ర పట్ల ఆసక్తి, సంస్కృతి పట్ల గౌరవం, వారసత్వ సంపద పరిరక్షణపై బాధ్యత పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అమూల్యమైన చారిత్రక, సాంస్కృతిక సంపదను కాపాడి భావితరాలకు అందించడమే ప్రపంచ వారసత్వ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.



ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా!

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- వీపనగండ్ల మండలంలోని పలు గ్రామాల్లో దరఖాస్తుల నమోదు ప్రారంభం

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వీపనగండ్ల మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సిద్దిపేట బహిరంగ సభ వేదికగా ప్రకటించిన ఈ పథకానికి సంబంధించి వీపనగండ్ల, పుల్గర్‌చర్ల, సంగీనేనిపల్లి, గోపాలదిన్నె తదితర గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద దరఖాస్తుల నమోదు ప్రక్రియను ప్రారంభించారు.ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన వారిలో ప్రతి కుటుంబానికి ఒకరికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నారు. దీంతో కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం జరిగినా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా లభించనుంది.

సంగీనేనిపల్లిలో సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రారంభం

సంగీనేనిపల్లి గ్రామంలో సర్పంచ్ పల్లా జయంతి, పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు వేణుమాధవరెడ్డి,చెన్నారెడ్డి,విజయభాస్కర్‌రెడ్డి, ఇద ధనుంజయుడు, యు. సురేష్, పికిలి మోహన్, తుళ్ల కురుమయ్య, గోవర్ధన్, ఎన్. లక్ష్మయ్య, రామన్‌గౌడ్, మీసాల మోహన్, గోపాల్, యు. కృష్ణయ్య, కురుమూర్తిగౌడ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



జిరాక్స్ పత్రాలు అవసరం లేదు.. దరఖాస్తు పూర్తిగా ఉచితం

ఈ పథకానికి అర్హులైన వారు రేషన్ కార్డు నంబర్, సెల్‌ఫోన్ నంబర్, ఇంటి నంబర్ వివరాలతో ఎలాంటి జిరాక్స్ పత్రాలు సమర్పించకుండానే ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం బీమా గుర్తింపు సంఖ్య మొబైల్‌కు సందేశం రూపంలో వస్తుందని వివరించారు.ఈ పథకం కోసం ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని సూచించారు. ఎలాంటి వదంతులను నమ్మకుండా నేరుగా గ్రామపంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు విజ్ఞప్తి చేశారు.మండలంలోని పలు గ్రామాల్లో ఈ పథకం ప్రారంభం కావడంతో అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా భరోసా లభించనుండటంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చిన్నంబావిలో ద్విచక్ర వాహనం, టాటా ఏస్ ఢీ: వ్యక్తికి తీవ్ర గాయాలు

- పెద్దదగడ వాసి కుడికాలు నుజ్జునుజ్జు..

మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కు తరలింపు






చిన్నంబావి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

టాటా ఏస్ వాహనం బైక్ ఢీకొన్న ప్రమాదంలో పెద్దదగడ గ్రామానికి చెందిన చంద్రమోహన్ (46) తీవ్రంగా గాయపడ్డాడు. చిన్నంబావి మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటుచేసుకుంది.





ప్రమాదంలో ఆయన కుడికాలు నుజ్జునుజ్జు కాగా, చేతికి గాయాలయ్యాయి.సొంత గ్రామమైన పెద్దదగడకు వెళ్తుండగా టాటా ఏస్ వాహనం (+ 32 ం 3493) బైక్ ను ఢీకొట్టింది.సమాచారం అందుకున్న 108 సిబ్బంది గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ సిబ్బంది పైలట్ రాఘవేంద్ర, టెక్నీషియన్ నరేందర్ యాదవ్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ.. బాధితుడి సోదరుడి ఫిర్యాదు మేరకు టాటా ఏస్ డ్రైవర్ రవిపై కేసు నమోదు చేసి చేస్తున్నట్లు తెలిపారు.

మృతుడి అంత్యక్రియల కోసం ఎలక్షన్ హామీ లో బాగంగా సర్పంచ్ ఆర్థిక సహాయం

కృష్ణా నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

కృష్ణా మండల పరిధిలోని మురహర్ దొడ్డి గ్రామ పరిధిలో మృతుడి బోడెనోళ్ళ తిమ్మన్న కుటుంబానికి గ్రామ సర్పంచ్ కుమ్మరి నర్సమ్మ భర్త పెద్ద నర్సప్ప ఎలక్షన్లో హామీ బాగంగా అంతక్రియల ఖర్చుకు 5000 రూపాయలు భార్య ఉసేనమ్మ కు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మాల లక్ష్మప్ప,దండు రాకేష్ కల్వల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం...

- కారు ఢీ కొనడంతో రోడ్డుపై పడిన వ్యక్తి..

మరో కారు మీదుగా వెళ్లడంతో మృతి..

కల్వకుర్తి నవంబర్ 21,(ప్రజా జ్యోతి):

కల్వకుర్తి: మండల పరిధిలోని తాండ్ర గ్రామ శివారులో జియో పెట్రోల్ బంకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.కల్వకుర్తి పోలీసుల వివరాల ప్రకారం.. నంద్యాల జిల్లా నూనెపల్లి గ్రామానికి చెందిన జట్కా చంద్రశేఖర్ పోల్కంపల్లి నుంచి కల్వకుర్తికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో తాండ్ర శివారులోని జియో పెట్రోల్ బంకు వద్దకు చేరుకోగానే పెట్రోల్ కోసం వెళ్లే సమయంలో వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని కారు అతడిని ఢీకొట్టింది. దీంతో చంద్రశేఖర్ రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో జేపీ నగర్ నుంచి దేవరకొండ వైపు వెళ్తున్న మరో కారు అతడి మీదుగా వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బావమరిది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కల్వకుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

- వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి

- టి.డి.పి పార్లమెంట్ అధికార ప్రతినిధి కొప్పల రమేష్

నాగర్ కర్నూల్ : 21 నవంబర్ (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలుగుదేశం పార్టీ నాగర్కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కొప్పు ల మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీతో ప్రజలు,వాహన దారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.పట్టణంలోని ప్రధాన రహదారుల పక్కన సరైన పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయక పోవడంతో వాహనదారులు తమ వాహనాలను రోడ్లపైనే నిలిపివేస్తున్నందున ప్రధానరహదారులు ఇరు కుగామారి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని అనేక సందర్భాల్లో ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయన్నారు.ముఖ్యంగా రైతుబజార్ మార్కెట్ కాంప్లెక్స్ ముందు ప్రతి రోజు విపరీతమైన రద్దీ నెలకొని కాంప్లెక్స్‌కు వినియోగ గదారులు సరుకులు కొనేందుకు వెళ్లాలన్నా,వాహనాలను నిలిపి తిరిగి రావాలన్నా సరైన స్థలం,దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వల్ల వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతుందన్నారు.అదేవిధంగా అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎర్రగడ్డ కాలనీకి వెళ్లే మార్గంలో వైన్ షాపులు,ఫంక్షన్ హాళ్ల పరిసరాల్లో వాహనాల రద్దీ అధికంగా ఉంటోందని వాహనాలను రోడ్లపైనే నిలపడం వల్ల పాదచారులు సైతం నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని,అదేవిదంగా రామకృష్ణ టాకీస్ రోడ్డు,జెడ్పి స్కూల్ రోడ్, హౌసింగ్ బోర్డ్‌కు వెళ్లే మార్గం,శ్రీపురం చౌరస్తా,నాగనూల్ చౌరస్తాలలోనూ పార్కింగ్ సౌకర్యాలు లేక ప్రజలు,వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ముఖ్యంగా రద్దీ సమయంలో వాహనా లు నిలిచిపోవడంతో ప్రజల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోందన్నారు.ఇప్పటికైనా పాలకులు,అధికారులు స్పందించి పట్టణంలో పెరుగుతున్న జనాభా వాహనాల సంఖ్యకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని,కేవలం ట్రాఫిక్ పోలీసుల నియంత్రణతోనే ఈసమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యంకాదని ప్రధానకూడళ్లు,మార్కెట్ ప్రాంతాలురద్దీగా ఉండే రహదారుల వద్ద



ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని,రహదారులపై అడ్డం కులను తొలగించి,పాదచారులకు ప్రత్యేక నడక మార్గాలు కల్పించి ట్రాఫిక్ సమస్యలను తక్షణమే పరిశీలించి,క్షేత్రస్థాయిలో పర్యటించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో శ్రీరామ్,సుబ్బారెడ్డి,దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి మందిరంలో మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ

- మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- కన్వీనర్ కొండూరు బాలరాజ్

నాగర్ కర్నూల్ :: 21 నవంబర్ (ప్రజా జ్యోతి)

భగవాన్ శ్రీసత్యసాయిబాబా 101వ, జన్మదినోత్సవం వేడుకల సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణం లోని సత్యసాయి మందిరంలో శ్రీసత్య సాయి సేవ సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం నాగర్ ర్నూల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని కన్వీనర్ కొండూరు బాలరాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా బాల్ రాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న మహిళా కార్మికుల సేవలు వెల కట్టలేనివన్నారు.సత్యసాయి బాబా సూచించిన సామాజిక సేవా తత్పరత,ప్రేమ తత్వం ప్రతి ఒక్కరు కల్గి ఉండుటకు వారి మార్గంలో పయనించాలన్నారు.కార్యక్రమంలో మహిళా కన్వీనర్ సువర్ణ,ఆధ్యాత్మిక కన్వీనర్ సాయి గీత,సేవాదళ్ కో-ఆర్డినేటర్ కళ్యాణి,మహిళ సభ్యులు సావిత్రి, అనురాధ,బాలమణి,అరుణ,నాగమణి,సుప్రజ,లక్ష్మి,ప్రసన్న,సత్య సాయి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

- పెద్ద మారూర్ గ్రామంలో ఇందిరమ్మ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం-అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

గ్రామ సర్వంచ్, ఉపసర్వంచ్

చిన్నంబావి నవంబర్ 21 (ప్రజా జ్యోతి)





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారం పెద్దమారూర్ గ్రామంలో రైతు వేదిక కార్యా లయంలో ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు అధికారులు ఈ కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రూ.5 లక్షల జీవిత బీమా పథకానికి 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు గల అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు.అవసరమైన పత్రాలతో గ్రామపంచాయతీ మరియు రైతు వేదిక కార్యాలయం లో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పాలకవర్గం తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, కే లక్ష్మయ్య, వార్డు సభ్యులు పురేందర్ నాయుడు, హనుమంతురావు, శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ కే చంద్రయ్య, లోకారెడ్డి, శివారెడ్డి, భాష, పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసులు, కంప్యూటర్ ఆపరేటర్ ఈశ్వర్, సురేష్, ఆంజనేయులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

న్యాయవాదిగా తొలి అడుగు..... సంతోషం లో కుటుంబ సభ్యులు

మహ్మదాబాద్ నవంబర్ 21(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోనిగాదిరాల్ గ్రామానికి చెందిన జె ప్రణవి కి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ లో లాయర్ గా అరుదైన గౌరవం దక్కింది.ప్రణవి తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయని కాగా, తండ్రి ఆంధ్ర జ్యోతి దిన పత్రిక లో సీనియర్ జర్నలిస్టుగా కొనసాగు తున్నారు.తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సమక్షంలో ప్రమాణ స్వీకారం వేడుక తెలంగాణ హై కోర్టు లో శనివారం జరుగగా ఈ వేడుకకు పలువురు సీనియర్ లాయర్లు,బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొని ప్రణవికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రణవి తమిళనాడు లోని తిరుచ్చి నేషనల్ లా యూనివర్సిటీ లో ఎల్, ఎల్,ఎం చదువుతోందని ఈ రోజు తమ కూతురు అడ్వకేట్ గా గౌరవం దక్కించుకున్నందుకు మాకు మా గ్రామానికిఎంతో గర్వాంగా ఉందని ప్రణవి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.



శనీశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు - పరమ శివునికి రుద్రాభిషేకాలు

నాగర్ కర్నూల్ : 21 నవంబర్

(ప్రజా జ్యోతి)



శ్రీ పరాభవ నామ సంవత్సరం కార్తీక మాసం శుక్ల పక్షం శని ద్వాదశి శనివారం రేవతి నక్షత్రము రోజు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా శనివారం శనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు శనేశ్వరస్వామికి తిలతైలభిషేఖాలను భక్తులచే వేద మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శ్రీ సార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి భక్తులు అర్థాష్టమ,అష్టమ,ఏలినాటి శని గ్రహదోష నివారణకు తిలతైల అభిషేకాలను నిర్వహించారు.మానవులకు గోచార రీత్యా,జన్మ రిత్యా ఉన్న గ్రహదోష పరిహారం చెందుటకు స్వామివారికి శీలత అభిషేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్.గవ్వమఠం విశ్వనాథశాస్త్రి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచినా సంతృప్తిపొంది విశేషఫలితాన్ని భక్తులకు ఇస్తారని ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలన్నారు.గోన బుద్దారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి అర్చనలు నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్,ప్రభాకరచారి,పుల్లయ్య,అ డ్వకేట్ వీర శేఖరాచారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ అర్చకులు శాంతి కుమార్,ఉమమహేశ్వర్,గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

షేక్‌పల్లిలో ఇందిరమ్మ ఇంటిని సింగిల్ విండో చైర్మన్ మధు నాయుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో



అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) నవంబర్ 21:

జోగులాంబ గద్వాల ఎర్రవల్లి మండలం షేక్‌పల్లి గ్రామంలో



అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు లబ్ధిదారు రజక మాధవి శివాజీ దంపతుల ఇందిరమ్మ ఇంటిని శనివారం సింగిల్ విండో చైర్మన్ మధు నాయుడు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ,గ్రామానికి 30కి పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు మూడు ఇళ్లు పూర్తయ్యాయని, మరో 27 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో లబ్ధిదారు కుటుంబం ఆనందం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఇంటి యజమానులు కాంగ్రెస్ నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,పాల బీచుపల్లి,గచ్చింటి రామిరెడ్డి,వెంకటేష్ యాదవ్,సోమనాద్రి,ఎస్సీ సెల్ మండలం అధ్యక్షుడు ఆదాం,ఈదన్న నాయుడు,కురువ రాముడు,నారాయణ, జులకంటి నర్సింహులు, ఇబ్రహీం,సిరాజ్, వెంకట్రాం గౌడ్, రజక బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.